శోభాయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

కాగజ్‌నగర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లో ఏప్రిల్ 12న నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆది వారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ శివగౌడ్ మాట్లాడుతూ వచ్చే నెల 12న వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ పాల్గొని విజయంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సేవా ప్రముఖ్ రంగస్వామి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణ

లింగాపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కపై కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ అన్నారు. స్థానికంగా ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రావి శ్రీనివాస్ రాజకీయ లబ్ధి కోసం మంత్రి సీతక్కను కించపరిచేలా మాట్లాడడం సరికాని చెప్పారు. వెనుకబడిన వర్గాల ప్రజలను చైతన్యపరచడానికి సీతక్క ఎల్లవేళలా ముందుంటారని చెప్పారు. మారుమూల ప్రాంతం నుంచి ఆమె మంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. అలాంటి ఆదివాసీ బిడ్డపై ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. పార్టీ క్రమశిక్షణ కమిటీ ఆయనపై చర్యలు తీసుకో వాలని కోరారు. సమావేశంలో కోవ ఇందిరా, యశోదా, ప్రతిభ, లక్ష్మీ, విజయ, దుర్గ, వేణి. సింధు, శోభారాణి పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు

చింతలమానేపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ పైపు లైన్‌కు ఎస్సై నరేష్ చొరవతో ఆదివారం మరమ్మతులు చేపట్టారు. మండలంలోని డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలోని సమ్మక్క- సారలమ్మ దేవస్థానం ఎక్స్ రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ ఏర్పడి నీరు రోడ్డుపై పారుతోంది. బురదమయంగా మారిన ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు వెళ్లాలంటే పైపులైన్ లీక్ కావడం బుదర పేరుక పోవడంపై భక్తులు నడవలేని పరిస్థితి దాపురించింది. గ్రామస్థులు పలు మార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ విషయాన్ని పలువురు ఎస్సై నరేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన అధికారులతో మాట్లాడి పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేయించారు.

ఏప్రిల్ నుంచి సన్న బియ్యం



పేదలకు రేషన్‌కార్డులపై సన్న బియ్యం పం పిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి ఉగాది పండుగ రోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని అధికారులు చెబుతున్నారు. దీంతో జిల్లాలో 1,40,084 కార్డుదారులకు ప్రయోజనం కలుగనుంది.

- రేషన్ దుకాణాల ద్వారా పంపిణీకి ఏర్పాట్లు
- పేదలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం నిర్ణయం
- జిల్లాలో లబ్ధిదారులకు అందించేందుకు అధికారుల చర్యలు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తెల్లరేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సన్న బియ్యం అందజేసేందుకు చర్యలు తీసుకుం టోంది. ఉగాది నుంచి లబ్ధిదారులకు రేషన్ దుకాణాల ద్వారా అందజే యాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ దుకాణాల ద్వారా సన్నబి య్యం అందజేస్తామని హామీ ఇచ్చింది. అందు కనుగుణంగా గతంలోనే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు యత్నించినా బియ్యం అందుబాటు లో లేకపోవడంతో వాయిదా వేసింది. ప్రస్తుతం వానాకాలం సీజన్ నుంచే సన్న బియ్యం అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. దీని కోసం రైతులను సన్నాలు సాగు చేయాలని అవగాహన కల్పించింది. సాగు చేసిన రైతులకు కనీస మద్దతు ధరపై క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తూ సాగు విస్తీర్ణాన్ని పెంచుతున్నారు. బయట మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దీనికి తోడు నిత్యతోడు నిత్యావసర ధరలు రోజు రోజుకి పెరుగుతుండడంతో సామాన్యులపై పెను భారం పడు తోంది. పేద లకు భారంగా నిలవా లని భావించిన ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా వచ్చే నెల నుంచి ఉచితంగా సన్న బియ్యం అందించా లని నిర్ణయించింది. ఈ పథకాన్ని ఉగాది రోజున సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

జిల్లాలో 1,40,084 కార్డులు..

కుమరం భీం జిల్లాలో మొత్తం 1,40,084 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో అంత్యోదయ అన్న యోజనకార్డులు 13,191, ఆహార భద్రతకార్డులు 1,26,893 ఉన్నాయి. వీరందరికీ ఈ సన్న బియ్యం అందనున్నాయి. 3,000 మెట్రిక్ టన్నుల బియ్యం ఆసిఫాబాద్, సిర్పూరు నియోజక వర్గాల్లో ప్రతి నెలా 1 నుంచి 15 తేది వరకు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ఈ పథకంలో ప్రతి ఒక్కరికీ నెలకు 6 కిలోల బియ్యం ఉచితంగా అందుతున్నాయి.

లబ్దిదారులకు ఊరట..

రేషన్ దుకాణాల్లో ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనుండడంతో పేదలకు ఊరట లభించనుంది. రేషన్ దుకా ణాల్లో దొడ్డు బియ్యం పొందిన లబ్ధిదారులు చాలా మంది ఇది వరకు బయట మార్కెట్‌లో విక్రయించే వారు. కొన్ని చోట్ల రేషన్ డీలర్లు బియ్యానికి బదులు నగదు ఇచ్చే వారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టాయి. అక్రమార్కులు మహారాష్ట్రకు తరలిస్తూ సొమ్ము చేసుకు ంటున్నారు. రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తున్న దొడ్డు బియ్యం చాలా మంది తినడం లేదు. దీంతో దళా రులు కిలోకి 10 నుంచి 15 రూపాయలకు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పేదలు తినకలిగే నాణ్యమైన బియ్యాన్ని ఇస్తేనే రీసైక్లింగ్ అక్రమాలను అరికట్టవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

పేదలకు ఇబ్బందులు తొలగుతాయి..

- కలికోట రమణయ్య, కాగజ్‌నగర్



రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపణీ చేయడం వల్ల పేదలకు ఇబ్బందులు తొలగిపోతాయి. ప్రస్తుతం దొడ్డు బియ్యం అందజేస్తుండడంతో దాన్ని చాలా మంది వినియోగించడం లేదు. దీంతో దళారులు కొనుగోలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తే దీనికి అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

ప్రతి నెలా అందజేయాలి..

- గుళ్లపల్లి ఆనంద్, టీడీపీ ఉమ్మడి జిల్లా కన్వీనర్



రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ప్రతి నెలా అందేలా చూడాలి. కొన్ని నెలలు ఇచ్చి బియ్యం సరిపడా లేవని చెప్పితే పేదల ప్రజలు ఇబ్బంది పడుతారు. ఏడాది పాటు అందించేం దుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంతో పేద ప్రజలకు బయట బి య్యం కొనుగోలు చేసే బాధలు తొలగిపోతాయి.

వెలగని వీధి దీపాలు

పెంచికలపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండపల్లి గ్రామంలోని పలు వీధుల్లో నిర్వహణలోపం కారణంగా రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి సమయంలో అంధకారం అలుముకుంటోంది. వీధి దీపాలు కలిపోయాయని వాటి స్థానంలో కొత్తగా ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శికి పలు మార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు.

చేతి పంపునకు మరమ్మతులు



సిబ్బందితో మరమ్మతులు చేయిస్తున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్

బెజ్జూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాణిక్యాపూర్ దేవార అటవీ ప్రాంతంలో చెడిపోయిన చేతి పంపుకు ఆదివారం ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు. వేసవి కాలం కావడంతో ఆ దారిలో వెళ్లే ప్రయాణికులు, పశువుల కాపర్లు, ఇతరులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్సై స్పందించి చేతి పంపు బాగు చేయించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున సమస్య పరిష్కరించామని తెలిపారు.

కుమరం భీం ఆశయాలు స్ఫూర్తిదాయకం

● రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పార్థసారథి ● అట్టహాసంగా కుమరం భీం జాతీయ అవార్డు ప్రదానం



సినీనటుడు సాయికుమార్‌కు అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

ఆసిఫాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం పోరాటాం స్ఫూర్తిదాయకమని భారత్ కల్చర్ అకాడమీ నిర్వాహణ కమిటీ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పార్థసారథి అన్నారు. జల్ జంగల్ జమీన్ కోసం ఆదివాసుల హక్కుల కోసం పోరాడి అశువులు బాసిన అమర వీరుడు గిరిజనుల ఆరాధ్య దైవం కుమరంభీం జాతీయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం జిల్లా కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. భారత్ కల్చర్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసీ సంస్కృతిక పరిషత్ సంయుక్తంగా 12 ఏళ్లుగా వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారిని ఎంపిక చేసి ఈ అవార్డును ప్రదానం చేస్తోంది. 2024 సంవత్సరానికి గాను నటుడు సాయికుమార్‌ను ఎంపిక చేసి పురస్కారాన్ని అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్వాహణ కమిటీ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పార్థసారధి, విశిష్ఠ అతిథులుగా ఎంపీ నగేష్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివారావు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, మాజీ మంత్రి బాబుమోహన్, హస్య నటుడు శివారెడ్డి, కుమరంభీం మనుమడు సోనేరావు, నిర్వహణ కమిటీ కో చైర్మన్ సురేష్ కుమార్, కన్వీనర్ అర్జు మాస్టారు, యువ నిర్మాత నక్క రాహుల్ యాదవ్ హాజరయ్యారు. అవార్డు గ్రహీతను ఘనంగా సత్కరించి మెమోంటోను, 50వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహణ కమిటీ చైర్మన్ పార్థసారధి మాట్లాడుతూ కుమరం భీం పోరాటాం స్ఫూర్తిదా యకమని చెప్పారు. జల్ జంగల్ జమీన్ కోసం ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన మహనీయుడని చెప్పారు. 2024 సంవత్సరానికి గాను డైలగ్‌కింగ్, నటుడు సాయికుమార్‌కు అవార్డును అందజేశామని చె ప్పారు. అవార్డు గ్రహీత, నటుడు సాయికుమార్ మాట్లాడుతూ కుమరంభీం జాతీయ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీక కుమరంభీం అని అలాంటి అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎంపీ నగేష్ మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మబంధువు కుమరం భీం పేరిట ఏటా వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారికి అవార్డును ప్రదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ అవార్డును ఆసిఫాబాద్‌లో ప్రదానం చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఇన్ని రోజులు నటులను సినిమాలలో చూసామని ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లాలో 55 శాతం అటవీ భూ భాగం ఉందని, పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. హస్యనటులు బాబు మోహన్, శివారెడ్డి మాట్లాడుతూ కళాకారులను గుర్తించి అవార్డులను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హస్య నటుడు శివారెడ్డి చేసిన మిమిక్రీ అందరిని ఆకట్టుకుంది. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంకంరాజు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమరంభీం చౌక్‌లోని భీం విగ్రాహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావు, మల్లికార్జున్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అలీబిన్ అహ్మద్, నిర్వహణ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రామరావు, సాయిని రాజశేఖర్, రాధాకృష్ణ చారి, ముప్ప శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్న బాబుమోహన్

రెబ్బెన, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ప్రముఖ హాస్య నటుడు, మాజీ ఎమ్మెల్యే బాబుమోహన్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శ్రీలక్ష్మీనరసింహ స్వామి ట్రేడర్స్ ప్రొపెటర్స్ కొలిపాక కిరణ్‌కుమార్, పద్మ దంపతులు ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాబు మోహన్ ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, పార్లమెంటు కో కన్వీనర్ కిరణ్ కుమార్, కె అంజనేయులు గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాణి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ తిరుపతి, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కృష్ణకుమారి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సొల్లు లక్ష్మి, మండల అధ్యక్షుడు రాంబాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఓదెలు, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తోగు వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

సిర్పూర్(టి), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా వెంకటాపూర్ గ్రామంలో స్వయంభుగా వెలసిన తోగు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, నాయకుడు మనోహర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కౌటాల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కౌటాల సీఐ రమేశ్, ఎస్సై మధుకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ అధ్యక్షత, కాగజ్‌నగర్ డీఎస్పీ ఆధ్వర్యంలో ఈ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు పోటీలు కొనసాగుతాయని చెప్పారు. ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.

కరెంటు పోతే.. ఇంధనానికి కటకట

● జీసీసీ పెట్రోల్ బంకుల్లో వాహనదారుల అవస్థలు ● సౌర పలకలు ఏర్పాటు చేసినా పని చేయని వైనం



జైనూరులో పని చేయని సోలార్ పలకలు

జైనూర్/సిర్పూర్(యు), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల యువ తకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సమగ్ర గిరి జనాభివృద్ధి సంస్థ ఉట్నూరు పరిధిలోని జీసీసీ (గిరి జన సహకార సంస్థ) ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు లను ఏర్పాటు చేసింది. ఈ మేరకు పలువురు యువ కులు ఉపాధి పొందుతున్నారు. కాగా ఇటీవల బంకులలో పలు సమస్యలు వస్తుండడంతో వాహన దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అన్ని బంకు ల్లో జనరేటర్లకు బదులుగా సౌరపలకల (సోలార్)తో విద్యుత్తు అందించేలా ఏర్పాట్లు చేశారు. కరెంటు పోయిన సమయంలో దీన్ని వాడు తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ పలకలు పలు బంకుల్లో పని చేయడం లేదు. కరెంటు పోతే పెట్రోల్‌కోసం వాహనదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది.



జైనూరులో జీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్

● ఉమ్మడి జిల్లా పరిధిలో..

ఉమ్మడి జిల్లా పరిధిలోని ఉట్నూరు ఇచ్చోడ, జన్నారం, ఆసిఫా బాద్, ఆదిలాబాద్, కాగజ్‌నగర్, నిర్మల్‌లో గిరిజన సహకార సంస్థలు కొనసాగుతున్నాయి. వాటిలో ఉట్నూరు, జైనూర్, కెరమెరి, ఇచ్చోడ, తిర్యాణి, సిరికొండ, నార్నూరు, జన్నారం, సిర్పూర్(యు), కాగజ్‌నగర్, ఇంద్రవెల్లి, మండలకేంద్రాల్లో పెట్రోల్ బంకులను నెలకొల్పారు. ఇంతవరకు బాగానే ఉన్నా సౌరపల కలు పనిచేయడం లేదు. కరెంటుపోతే ఆయా బంకుల్లో ఇంధనం దొరకని పరిస్థితినెలకొంది. ఆసమయంలో గంటలకొద్దీ పెట్రోల్ కోసం వాహనదారులు నిరీక్షిస్తున్నారు. పలకలనిర్వాహణను పట్టించుకోవడంలో ఐటీడీఏ అధికారులు విఫలం అవుతున్నారని పలువురులు ఆరోపిస్తున్నారు. సిర్పూర్(యు)లో ఏర్పాటుచేసిన బంకులోపై కప్పులేనందున వాహనదారులు ఎండకు, వర్షాలకు అవస్థలు పడుతున్నారు. వేసవికాలంలో ఎండతీవ్రత పెరుగుతు న్నందున సంబంధితశాఖ అధికారులు పైకప్పు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు స్పందించి వాహన దారుల ఇబ్బంది పడకుండా షెడ్డు, సౌరపలకలను వినియోగంలోకి తీసుకో రావాలని చెబుతున్నారు. లేదంటే బంకుల వద్ద జనరేటర్లయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మరమ్మతులు చేయించాలి..



సౌర పలకలకు మరమ్మతులు చేయించి వాహన దారుల ఇబ్బందులు తొలగించాలి. జైనూరులో జీసీసీ పెట్రోలు బంకు నెలకొల్పినప్పటి నుంచి సమస్యే ఉంటోంది. ఇక్కడ ఎప్పుడు కరెం టు పోయినా డీజిల్ కోసం చాలా సమయం వేచి ఉండాల్సి వస్తోంది.

-మడావి రాము ట్రాక్టర్ యజమాని

పరిష్కారానికి చర్యలు..

సౌర పలకల సమస్య మా దృష్టికి వచ్చింది. ప్రత్యేక చర్యలు చేపట్టి మరమ్మతులు చేయిస్తాం. జైనూరు, తిర్యాణి ప్రాంతాల్లో పలకల మరమ్మతుల కోసం చర్యలు తీసు కుంటాం. త్వరలో సమస్యను పరిష్క రించి వినియోగదారులకు సేవలందిస్తాం.

- రామనాదం , డీఎం జీసీసీ, ఐటీడీఏ ఉట్నూరు

ఎండలోనే ఎదురుచూపులు

● బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు ● చెట్లు.. దుకాణాల నీడే దిక్కు



గోలేటి క్రాస్ రోడ్డు వద్ద ఎండలో వేచి ఉన్న ప్రయాణికులు

రెబ్బెన, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రోజురోజు కు ఎండలు పెరుగుతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలకు పనుల నిమిత్తం వెళ్లక తప్పని పరిస్థితి ఉంది. అసలే అరకొర బస్సులు. ఆపై వేళక రాని వాటి కోసం ప్రయాణికులకు ఎదురుచూపులు తప్పడం లేదు. రెబ్బెన మం డలంలోని పలు గ్రామాల నుంచి రాక పోకలు సాగించే ప్రయాణికులు బస్సుల కోసం ఎండ లోనే అవస్థలు పడుతూ వేచి చూస్తున్నారు. మండలంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో బస్ షెల్టర్లు లేక పోవడంతో ఎండలోనే అవస్థలు పడుతూ ఎదురుచూస్తున్నారు. గతంలో కొన్ని చోట్ల బస్ షెల్టర్లు ఉన్నప్పటికీ వాటిని రోడ్ల విస్తరణలో భాగంగా తొలగించారు. గ్రామాలలో బస్టాండులున్నప్పటికీ అవి రోడ్డు విస్తరణలో భాగంగా తీసివేశారు. అ నంతరం రెబ్బెన మండల కేంద్రంలో రెండు ప్రాంతాల్లో మాత్రమే మినీ బస్టాండులను నిర్మించారు. మిగితా గ్రామాల్లో బస్ షెల్టర్లు లేక పోవడంతో ప్రయాణికులు గంటల తరబడి ఎండలో ఉంటున్నారు.

ముఖ్యంగా గోలేటి క్రాస్ రోడ్డు వద్ద ఇరువైపులా బస్ షెల్టర్లు లేవు. ఇక్కడికి గోలేటి, గోలేటి టౌన్ షిప్, గొల్లగూడ, రేకులగూడ, గోండుగూడ, కైరిగూడ నుంచి ప్రయాణికులు పెద్ద సంఖ్యలో బస్సుల కోసం ఎదురుచూస్తా రు. ఇక్కడ బస్ షెల్టర్ అవసరం ఎంతో ఉంది. అయినప్పటికీ అటు అధికారులు, ఇటు సింగరేణి యాజమాన్యం పట్టించుకోక పోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తక్కళ్లపల్లి వద్ద ఒక వైపు గతంలో బస్టాండు ఉండేది. ప్రస్తుతం రోడ్డు విస్తరణలో దానిని తొలగించారు. అక్కడ రెండు వైపులా ఎలాంటి వసతులు లేక పోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని ఇందిరానగర్, నక్కలగూడ, పుంజుమేరగూడ కాగజ్‌నగర్ క్రాస్ రోడ్డు నుంచి కొండపల్లి, కైరిగాం, నవేగాం, రాళ్లపేట తదితర గ్రామాల్లో కూడా బస్ షెల్టర్లు లేక పోవడంతో రోడ్ల పక్కన చెట్లకింద, దుకాణాల సమీపంలోనే ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లో బస్ షెల్టర్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి..



గోలేటి ఎక్స్‌రోడ్డు వద్ద బస్ షెల్టర్‌వెంటనే నిర్మించాలి. ఈ ప్రాంతం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లేందుకు నిత్యం రద్దీ ఉంటుంది. బస్టాండు లేక పోవడంతో ప్రయాణికులు ఎండలోనే ఎదురుచూ స్తున్నారు. వర్షా కాలంలోనూ తడువాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- లావణ్య, గోలేటి

ఇబ్బందులు పడుతున్నాం..



ఇందిరనగర్ వద్ద రోడ్డుకిరువైపులా బస్ షెల్టర్లు లేక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలోనే దుర్గాదేవి, కాలభైరవ ఆలయం కూడా ఉంది. భక్తులు పెద్ద సంఖ్యలో నిత్యం వచ్చి దర్శించుకుంటారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలి.

-రాజ్యలక్ష్మి, ఇందిరానగర్

సైబర్ వలలో చిక్కి..

రూ. 2.12 లక్షలు కోల్పోయిన యువకుడు

మందమర్రిటౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ఓ యువకుడు సైబర్ మోసం ద్వారా రూ. 2.12 లక్షలు కోల్పోయాడని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈజీ మనీకి అలవాటు పడిన వారిని లక్ష్యంగా చేసుకుని మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. మందమర్రికి చెందిన యువకుడికి టెలిగ్రామ్‌లో రెస్టురెన్స్ రివ్యూస్‌తో డబ్బులు సంపాదించవచ్చని చెప్పడంతో నమ్మిన యువకుడు గ్రూప్‌లో జాయిన్ అయ్యాడు. ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఇన్వెస్ట్ చేయాలని చెప్పడంతో యువకుడు రూ. 2.12 లక్షలు ఇన్వెస్ట్ చేయగా మొత్తం డబ్బులు పోగొట్టుకున్నాడని తెలిపారు. ఈజీ మనీ కోసం ఎవరు ఆరాట పడవద్దని సూచించారు. యువకుడు డబ్బులు కోల్పోయిన విషయంపై విచారణ చేపడుతున్నామని తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

కాసిపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మధుర హోటల్ సమీపంలో శనివారం రాత్రి అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు ట్రాలీలను పట్టుకున్నట్లు కాసిపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొమురంభీంఆసిఫాబాద్ జిల్లా వాంకిడికి చెందిన షేక్ ఇసూబ్, షేక్ అసీంలు రెండు ట్రాలీల్లో 8 ఎద్దులను జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌లో అమ్మడానికి తరలిస్తుండగా సమాచారం మేరకు ఎద్దులను పట్టుకున్నామన్నారు. వీరుకొంత కాలంగా వాంకిడి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మండలాల్లోని సంతల్లో ఆవులు, ఎద్దులను కొని అనుమతి పత్రాలు లేకుండా పరిమితికి మించి ట్రాలీల్లో అక్రమ రవాణా చేస్తున్నారని తెలిపారు. పట్టుకున్న ఎద్దులకు పశువైద్యులతో వైద్య పరీక్షలు చేయించి సుల్తానాబాద్ గోశాలకు తరలించినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న పోలీసులు

వేమనపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుయ్యారం గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వృత్తిని మానుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలు, అల్లర్లు సృష్టిస్తే ఎంతటి వారిపై అయినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలంలోని ఓ జిన్నింగ్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ నుంచి చిలాటిగూడకు బైక్‌పై కిషోర్, అతడి భార్య సుకన్య వెళుతున్నారు. జిన్నింగ్ సమీపంలో యూ టర్న్ తీసుకుంటుండగా మంచిర్యాల నుంచి ఆసిఫాబాద్ వైపు వస్తున్న కారు మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. కిందపడిన కిషోర్ కుడికాలు రెండు చోట్ల విరిగింది. సుకన్య కుడి చేయి విరిగింది. ప్రథమ చికిత్స అనంతరం వీరిని మంచిర్యాలకు తరలించారు.

చికిత్స పొందుతూ గాయపడిన మహిళ మృతి

బెజ్జూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న మహిళ ఆదివారం మృతి చెందింది. బెజ్జూరు మండలం చిన్న సిద్దాపూర్ గ్రామానికి చెందిన రేసి సత్యబాయి(55)ని ఇటీవల ఆటో ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అటవీ శాఖ అడ్డు

సిర్పూర్(టి), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. చీలపల్లి, మెట్‌పల్లి గ్రామ పంచాయతీల్లో ఇటీవల హౌసింగ్ శాఖ అధికారులు 124 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశారు. దీంతో ప్రభుత్వం అక్కడ ఇందిరమ్మ గృహాల నిర్మాణాలకు భూమి పూజ సైతం చేశారు. అయితే మెట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేసిన స్థలం పూర్తిగా రిజర్వు ఫారెస్టు కంపార్టుమెంట్ పరిధిలోకి వస్తుందని ఎఫ్ఆర్వో ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ఆర్ఎఫ్ కింద నమోదు చేసుకున్నారు. ఈ స్థలం ఆర్ఎఫ్ పరిధిలోకి రాగా ఇక్కడ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వబోమని రెండు సార్లు ఎంపీడీవోకు నోటీసులు కూడా ఇచ్చినట్లు చెబుతున్నారు. చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కర్జెల్లిలో కూడా స్థలాలు ఎంపిక చేస్తే వాటిపై కూడా నోటీసులు ఇచ్చామని ఎఫ్ఆర్వో చెప్పారు. గ్రామ పంచాయతీ, సొంత భూములలో ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటే తమకు అభ్యంతరం లేదని ఎఫ్ఆర్వో తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో సత్యనారాయణను వివరణ కోరగా రిజర్వు ఫారెస్టులో నిర్మాణాలు చేపట్టరాదని నోటీసులు ఇచ్చిన మాట వాస్తవమేనని చెప్పారు. ఉన్నతాధికారులు, గృహ నిర్మాణాది కారులకు నివేదిక అందజేసి వారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట


పెంచికలపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండలంలోని చెడ్వాయి, ఎల్కపల్లి గ్రామాల్లో మంజూరైన సీసీ రోడ్డు పనులకు ఆదివారం భూమి పూజ న్విహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో నడి ఎస్తున్నామని అన్నారు. ఎల్కపల్లి గ్రామస్థులు తమ గ్రామంల ఉన్న సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు వెళ్లగా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అ నంతరం మాజీ జడ్పీటీసీ సరిత రాజన్నల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి గుంట్లపేటకు షీల్డ్‌తో పాటు రూ.40 వేల నగదు, ద్వితీయ బహుమతి ఎల్కపల్లి జట్టుకు షీల్డ్‌తో పాటు రూ2 వేల నగదును అందజేశారు. క్యాక్రమంలో గణపతి, రామారావు, చంద్రమౌళి, కృష్ణ, రాజన్న, శ్రీనివాస్, శంకర్‌గౌడ్, భీమన్న, ఇలియాజ్, చందు, రామచందర్ పాల్గొన్నారు.

కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలి



మాట్లాడుతున్న రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన జైబాపు, జైభీం, జై సంవిధన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం అంకితం చేసిన గాంధీ లాంటి మహనీయులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ పార్టీ మతతత్వ రాజకీయాలను కొనసాగిస్తుందని ఆరోపించారు. క్విట్ ఇండియా ఉద్యమానికి ద్రోహం చేసింది వారే అన్నారు. బీజేపీ మళ్లీ అంటరానితనాన్ని ప్రవేశ పెట్టేందుకు పన్నాగం పన్నుతున్నదని అన్నారు. అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యవస్థల కోసం బీజేపీ పని చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ దేశంలో కులగణన చేయాలని డిమాండ్ చేస్తే బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బీసీలకు అన్యాయం జరుగుతున్నా బీజేపీలోని బీసీ నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రాష్ట్రం ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపించిందని చెప్పారు. బేషరత్తుగా 9వ షెడ్యూల్‌లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల కసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. అణగారిన వర్గాల కోసం రాహుల్ గాంధీ పాటు పడుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ చేసిందని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయడం లేదని మందకృష్ణను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పని ఎక్కువ చేసినా ప్రచారం చేసుకోద న్నారు. కానీ బీఆర్ఎస్ పని చేయకున్నా ప్రచారం చేసుకుంటుదని ఎద్దేవా చేశారు. పార్టీ ఆదేశాల మేరకు జైబాపు జై భీం జై సంవిధన్ పాదయాత్రను జయప్ర దం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయ ఒకుడు భాస్కర్, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, నాయకులు శ్యాం, మల్లేష్, మునీర్, బాలేష్, చరణ్, వసంతరావు, అసద్, శివప్రసాద్, గోపాల్, రఘు, జావీద్ పాల్గొన్నారు.



నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలి



కేకే ఓసీపీని పరిశీలిస్తున్న సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు

మందమర్రిటౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్‌ప్రాజెక్టు వెంకటేశ్వర్లు అన్నారు. మందమర్రి ఏరియాలోని కేకే ఓసీపిని ఆదివారం సందర్శించారు. ఓసీపికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. సాధించిన ఉత్పత్తి వివరాలను ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనకు వారం రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. అందరు అంకిత భావంతో ఉత్పత్తి సాధనకు కృషి చేయాలన్నారు. ప్రతి రోజు అధికారులు, కార్మికులు రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు చేయాలన్నారు. ప్రమాద రహిత సంస్థగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌ను అధికారులుసన్మానించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్‌సేఫ్టీ జీఎం రఘుకుమార్, ఎస్‌వోటూ జీఎం విజయ్‌ప్రసాద్,కేకే ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య,గ్రూపు ఏజెంటు రాంబాబు, అధికారులు వెంకటరమణ, రవీందర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

శ్రీరాంపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కృష్ణకాలనీలోని శాంతి స్టేడియంలో ఆర్కే-7 గని ఉద్యోగులు ఆడిన క్రికెట్ పోటీలు ఉత్సాహం నింపాయి. వివిధ యూనియన్ల నాయకులు బాజీసైదా, పేరం రమేష్, మారెపల్లి సారయ్య, మెరుగు శ్రీనివాస్, చెవుల శ్రీనివాస్, బొలిశెట్టి శ్రీకాంత్, తదితరులు పోటీలను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో ఏ రిలే జట్టు, సీ రిలే జట్టు మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో ఏ రిలే జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో బి రిలే జట్టు, డి రిలే జట్టు మధ్య పోటీ జరుగగా, బీ రిలే జట్టు గెలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో ఏ రిలే జట్టు, బీ రిలే జట్టు పాల్గొనగా ఉత్కంఠ నడుమ ఏ రిలే జట్టు విజయం సాధించింది. నిర్వాహకులు మాట్లాడుతూ, గెలుపోట ములతో సంబంధం లేకుండా ఆటను ఆస్వాదించాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక ధృడత్వాన్ని కలిగిస్తాయని తెలిపారు.

కలలను సాకారం చేసుకోవాలి

● డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు ● ఘనంగా సింగరేణి పాలిటెక్నిక్ వార్షికోత్సవం



మాట్లాడుతున్న డైరెక్టర్ సూర్యనారాయణ

శ్రీరాంపూర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఉన్నత లక్ష్యాలతో కలలను సాకారం చేసుకోవాలని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్‌వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి పాలిటెక్నిక్ 17వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. టీనేజ్‌లో ఎన్నో చెడు ఆకర్షణలు ఉంటాయని, వాటి బారిన పడితే జీవితం అంధకారం అవుతుందన్నారు. ఇందుకు ప్రధాన ఉదాహరణ సెల్‌ఫోన్ అని, అవసరం మేరకే వినియోగించాలని అన్నారు. ప్రతి విషయంలో ఆచితూచి అడుగులు వేయాలన్నారు. విద్య, ఉద్యోగం ఎందులోనైనా కష్టపడి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల సూచనలు పాటించి, తాము అనుకున్న రంగంలో విజయం సాధించాలన్నారు. చిన్న వయస్సులో సింగరేణి సీఎండీ అయిన ఎన్. బలరాం మనకు ఆదర్శణీయుడని పేర్కొన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ ఆయన శ్రమను నమ్ముకొని ఉన్నత స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. నేటి విద్యార్థులు శారీరక శ్రమను పూర్తిగా మరిచిపోయారని, ఇది భవిష్యత్‌లో ఎన్నో సమస్యలకు దారి తీస్తుందన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం కొనసాగించాలని సూచించారు. సింగరేణి కళాశాల అన్నింట్లో టాప్‌గా నిలుస్తోందని, ఇక్కడ చదివిన అనేక మంది ఇంజనీర్లుగా, ఇతర రంగాల్లోనూ స్థిరపడ్డారని తెలిపారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

ఆకట్టుకున్న నృత్యం

సింగరేణి సీఎండీ ఎన్. బలరాంపై విద్యార్థులు చేసిన నృత్యం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఆయన ఎలా శ్రమపడి ఉన్నత స్థానంలో నిలిచారు, సింగరేణిని విజయవంతంగా ఎలా నడిపిస్తున్నారు అనే విషయంపై విద్యార్థుల ప్రదర్శన ఆహూతులను అలరించింది. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్, కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, కరస్పాండెంట్ రాజేశ్వర్, ప్రిన్సిపాల్ నర్సింహస్వామి, డీజీఎం(పర్సనల్) అరవిందరావు పాల్గొన్నారు.

తగ్గుతున్న బొగ్గు నిక్షేపాలు

» మూడేళ్లలో పదికిపైగా మూత పడే అవకాశం

» రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నాయకుల వినతి

మందమర్రిటౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థలో గత 5 నుంచి 6 దశాబ్దల క్రితం ఏర్పాటు చేసి భూగర్భ గనులు అధిక శాతం బొగ్గు నిక్షేపాలు తరిగిపోవడంతో మూసివేతకు దగ్గరలో ఉన్నాయి. మరో రెండు, మూడు సంవత్సరాల్లో సింగరేణిలో దాదాపు 10కి పైగా గనులు మూత పడను న్నాయి. ఇప్పటికే బెల్లంపల్లి రీజియన్‌లోని గోలేటి గనితో పాటు మందమర్రి ఏరియాలోని కేకే 1, ఆర్కే 1ఏ గనులు మూతపడ్డాయి. అంతేకాకుండా మందమర్రి పట్టణం నడిబొడ్డున ఉన్న కేకే 5 గని కూడా మరో రెండు సంవత్సరాల్లో మూత పడుతుందనే ప్రచారం సాగుతుంది. అలాగే మణుగూరు, ఎల్లందుతో పాటు కొత్తగూడెం ప్రాంతాల్లో ఉన్న 1, 2 గనులు మూత పడతాయని ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ నేపధ్యంలో సింగరేణి మనుగడ సాగాలంటే నూతన గనులే శరణ్యమని గ్రహించిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు ఐక్యతతో గనుల సాధనకు ముందుకు సాగుతు న్నాయి. గత వారం రోజుల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి నూతన గనులను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందాయి. ప్రస్తుతం ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయిన గనులను ప్రారంభించాలని కోరాయి. సింగరేణిలోని 4 గనులకు కేంద్రం వేలం పాట నిర్వహిస్తుండగా సింగరేణి వేలం పాటలో పాల్గొని సింగరేణి దక్కించుకోవాలని కోరాయి. నూతన గనులు రాకపోతే సింగరేణి భవిష్యత్ ప్రశ్నా ర్థకంగా మారుతుందని వివరించాయి. మందమర్రి ఏరియాలోని కేకే 6 గనికి సంబ ంధించి అపార బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని సర్వేలో వెల్లడైంది. దీని ప్రజాభిప్రాయ సేకరణ కొన్ని సంవత్సరాల క్రితం అయ్యిందని, అలాగే శ్రావణపల్లిలో కూడా బొగ్గు నిక్షేపా లు పుష్కలంగా ఉన్నాయని సర్వేలో వెల్లడైందని తెలిపాయి. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా అపార బొగ్గు నిక్షేపాలున్నాయని ఇక్కడ ఓసీపీలు లేదా భూగర్భ గనులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. తెలంగాణ కు జీవనాధారమైన సింగరేణి అస్తిత్వం కోసం కృషి చేయాలని సంఘాలు కోరుతున్నాయి. మందమర్రిలో ఒకే ఒక భూగర్భ గని కేకే5 ఉండడంతో ఇది మూత పడితే ఎలా అనే సందేహాలను కార్మికులు పేర్కొంటున్నారు. ఇతర సంఘాలు కూడా నూతన గనులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థ నష్టపోయిందని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు పేర్కొంటున్నాయి. సింగరేణిపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయి. సింగరేణికి పునరుజ్జీవం పోసేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

రాబోయే నాలుగేళ్లలో సమస్యలన్నీ పరిష్కారం

శ్రీరాంపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాబోయే నాలుగేళ్లలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆ యూనియన్ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. నస్పూర్‌లోని మనోరంజన్ సముదాయంలో సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికుల ఆత్మీయ సదస్సు ఆదివారం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకుండా అడ్డుకుందని, ట్రాన్స్‌కో, జెన్‌కోకు బొగ్గు ఇచ్చినా 39 వేల కోట్ల రూపాయలు బకాయి పెట్టిందన్నారు. దీనివల్ల సింగరేణి సంస్థ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. పదేళ్లలో ఎంతో నష్టం చేసి ఇప్పుడు టీబీజీకేఎస్ గౌర అధ్యక్షురాలు దొంగ ఏడుపులు ఏడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజశేఖర్ రెడ్డి జమానాలో ఏర్పాటు చేసిన ఎస్‌టీపీపీ వల్ల సంస్థకు లాభాలు వస్తున్నాయన్నారు. ఒడిశాలోని నైనీ ప్రాజెక్ట్ నుంచి తీసే 10 మిలియన్ టన్నుల బొగ్గుతో అక్కడే 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ అమ్మకం ద్వారా లాభాలు గడించే అవకాశం ఉందన్నారు. అలాగే రాజస్థాన్‌లో 1600 మెగావాట్ల థర్మల్, 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు ఆ ప్రభుత్వంతో సింగరేణి ఒప్పందం చేసుకుందన్నారు. మెటల్ మైనింగ్, ఇతర రంగాల్లోకి అడుగిడనున్నట్లు వివరించారు. సింగరేణి మూతపడితే దక్షిణ భారత దేశంలో విద్యుత్‌కు తీవ్ర కొరత ఏర్పడుతుందని, వివిధ కంపెనీలు మూతపడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో తమ సేవలందించి వెనక్కి వచ్చిన సింగరేణి కార్మికులను సన్మానించారు. సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షుడు జె. శంకర్ రావు, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, సమ్మయ్య, ధర్మపురి, ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి, పేరం రమేష్, శ్రీనివాస్, జాతీయ కమిటీ సభ్యుడు భీం రావు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు.



ఒడ్డుగూడెం శివారులో కాలువ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న అధికారులు



ట్రఫ్‌వాల్ సిస్టంలో నిర్మిస్తున్న కాలువను కొలతలు తీస్తున్న అధికారులు

కాలువ నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

- శరవేగంగా నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణ పనులు
- అటవీ అనుమతులు రాకతో అన్నదాతల్లో హర్షం

వేమనపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : అటవీశాఖ నుంచి అనుమతులు రావడంతో నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. 2005లో జలయజ్ఞం కార్యక్ర మంలో భాగంగా నీల్వాయి వాగుపై రూ. 96 కోట్ల అంచనా వ్యయంతో నీల్వాయి ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. ప్రతి బడ్జెట్‌లో ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ రూ. 216.47కోట్ల అంచనా వ్యయంతో పనులను చేపట్టగా ఎడమ కాలు వ నిర్మాణం కొంత వరకు పూర్తయినప్పటికీ 2300మీటర్ల పొడవున అక్కడ క్కడ అటవీ భూమి ఉండడంతో అటవీశాఖ నుంచి అనమ తులు రాకపోవడంతో కాలువనిర్మాణ పనులు ఆగిపోయాయి. కుడి కాలువ నిర్మాణం పూర్తయినప్పటికీ ఎడమ కాలువ నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీ రందని పరిస్థితి నెలకొంది. అటవీ శాఖ నుంచి పనుల నిర్మాణానికి అనుమతులు రావడంతో ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో ఆర్‌కేరత్న జాయింట్ వెంచర్ కంపెనీ పనులు చేపడుతోంది. ఇప్పటికే ఒడ్డుగూడెం వద్దనున్న అటవీ భూమిలో కాలువ నిర్మాణం కోసం తవ్వకాలు పూర్తిచేసి ట్రఫ్‌వాల్ సిస్టంలో పనులు చేస్తున్నారు. మంగెనపల్లి వద్ద అటవీ భూమిలో కాలువ నిర్మాణం కోసం జేసీబీలతో తవ్వ కాలు చేస్తున్నారు. ఈ ఎడమ కాలువ నిర్మాణం పూర్తయి నట్లయితే సుమారు 8వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందే అవకాశం ఉందని అధికారులు భావిస్తు న్నారు. ఎడమ కాలువలో ముంపునకు గురవుతున్న భూమికి అప్ప టి ప్రభుత్వాలు రెండు దఫాలుగా మొత్తం రూ.4.5 కోట్ల నష్టపరిహా రం అటవీ శాఖకు చెల్లించింది. అలాగే అటవీ భూమికి బదులు క మ్మర్‌గామ్ శివారులో 46 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇరిగేషన్ శా ఖ అందించింది. వైల్డ్‌లైఫ్ కన్జర్వేటర్ కింద రూ. 50 లక్షలు చెల్లిం చాలని అటవీ శాఖ మళ్లీ ఆంక్షలు విధిస్తూ కాలువ నిర్మాణానికి అ డ్డు తగిలింది. దీంతో గత 7, 8 సంవత్సరాల కాలువ నిర్మాణం అ సంపూర్తిగానే మిగిలిపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ శాఖకు అనుమతుల కోసం రూ. 50 లక్షలు అందజేయ డంతో గత అక్టోబరు నెలలో కాలువ నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యా యి. దీంతో ఈ యేడాది జనవరి నుంచి కాలువ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. జూన్ చివరి నాటికి కాలువ నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

> **జూన్ వరకు పనులను పూర్తి చేస్తాం..**
>
> నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణ పనులను జూన్ లోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం మంగెనపల్లి, ఒడ్డుగూ డెం, సుంపుటం అటవీ భూముల్లో కాలువ నిర్మాణ పనులు కొనసా గుతున్నాయి. జూన్ చివర వరకు కాలువ నిర్మాణ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తాం.
>
> వెంకటస్వామి, ఇరిగేషన్ డీఈ

సంక్షిప్త సమాచారం

దండేపల్లి: దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణ స్వామి దే వాలయంలోని ఆంజనేయస్వామి మం దిరంలో సుమారు 520 మందికి పైగా భక్తులు హనుమాన్ దీక్ష స్వీకరించిన ట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

మందమర్రిటౌన్: క్రికెట్ క్రీడాభి వృద్ధితో పాటు క్రీడాకారులకు వ్యక్తిగ తంగా, తన విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా చేయూతనందిస్తామని, ఇందు కోసం జిల్లాల వారీగా లీగ్ మ్యాచ్‌లు నిర్వహించామని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకట స్వామి పేర్కొన్నారు. ఆది వారం రాత్రి మందమర్రిలో త్వరలో జ రగనున్న మందమర్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోస్టర్లను ఎమ్మెల్యే విడుదల చే సి మాట్లాడారు. నిర్వాహకులు విజయ్, శ్రీకాంత్, తిరుమల్, సంతోష్, రమేష్, గణేష్, శంకర్, అనిల్ పాల్గొన్నారు.

భీమిని : మండల కేంద్రంలోని పె ట్రోల్ బంక్ సమీపంలో శ్రీరామ సేవా సమితి బీఆర్ఎస్ మాజీ మండల అధ్య క్షుడు, లక్ష్మీపూర్ గ్రామ మాజీ సర్పంచు రాజయ్య ఆధ్వర్యంలో 25 మంగళవారం రోజు ఉచిత నేత్ర వైద్యపరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు భీమిని మాజీ ఎంపీ పీ పోతురాజుల రాజేశ్వరిలక్ష్మణ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

తాండూర్ : మండంలోని రేచిని గ్రా మంలో ఆదివారం మధ్యాహ్నం దండే మల్లన్నకు చెందిన గూన పెంకుల ఇల్లు ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. స్థానికులు ఫైరింజన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివే శారు. ఇంట్లోని సామగ్రి, బంగారం కాలి పోయాయని బాధితుడు పేర్కొన్నారు.

లక్సెట్టిపేట: బహుజన సమాజ్ పా ర్టీ మంచిర్యాల నియోజికవర్గ అధ్యక్షుడి గా పట్టణానికి చెందిన మోత్కూరి నా రాయణ గౌడ్‌ను నియమించారు. ఆది వారం పట్టణ కేంద్రంలో బీఎస్పీ సమా వేశం నిర్వహించారు. సమావేశంలో బీ ఎస్పీ సెంట్రల్ కమిటీ కోఆర్డినేటర్ నా సాని రాంచందర్, జోనల్ ఇన్‌చార్జి కా దాసి రవీందర్ నూతన అధ్యక్షుడిగా ని యామక పత్రాన్ని అందజేశారు.

మంచిర్యాల కలెక్టరేట్ : భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆది వారం మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసు పత్రిలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయ కులు రక్తదాన శిబిరం నిర్వహించారు.

- జిల్లా కేంద్రంలో ఆదివారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకు లు ఘనంగా నిర్వహించారు. వారి చి త్రపటాలకు జిల్లా అధ్యక్షుడు గోపినా ధ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం శ్రీకారం

ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ లచ్చిరెడ్డి



మాట్లాడుతున్న చైర్మన్ లచ్చిరెడ్డి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా రెవెన్యూ ఉద్యోగులు సైనికుల్లాగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఏ ఫంక్షన్‌హాలులో రెవెన్యూ ఉద్యో గుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి అందుబా టులో ఉండే విధంగా ప్రభుత్వం త్వరలోనే గ్రామపా లన అధికారులను అందుబాటులోకి తేనున్నట్లు చె ప్పారు. ప్రభుత్వం ఒక వైపు రెవెన్యూ వ్యవస్థను బ లోపేతం చేస్తూనే మరో వైపు రైతులకు, ప్రలకు మె రుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలో అందించే వి ధంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉద్యోగులకు అండగా నిలుస్తుందని, గ్రా మానికో అధికారిని ఏర్పాటు చేసేందుకు 10,954 పో స్టుల భర్తీకి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం జీ వో నెంబరు 317తో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిం దని, జేఏసీ ఉద్యమం ఫలితంగా స్పౌజ్, మెడికల్ త దితర కోణాల్లో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పదో న్నతులు, బదిలీలు, సీనియారిటీ అంశాలను అంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఏ ర్పడిందన్నారు.

అందులో భాగంగానే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల ను యూనిట్‌గా తీసుకుని ఆత్మీయ సమ్మేళనాలను ఏ ర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజ యాలు సాధించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటి కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యద ర్శులు రాములు, రమేష్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బానాల రాంరెడ్డి, బిక్షం, ఆదిలాబాద్ జి ల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామలదేవి, మంచిర్యాల రెవె న్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

వేమనపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల ప్రచారంలో వేమనపల్లి మండలంలో పర్యటించినప్పుడు గ్రామాల అభివృద్ధికి హామీలు ఇచ్చానని, గెలిచిన తర్వా త ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నానని బెల్లంపల్లి ఎమ్మె ల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చామనపల్లి గ్రామం నుంచి కుష్న పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న వాగుపై రూ. 1.93 కోట్లతో హైలె వల్ వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశా రు. అనంతరం చామన పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచా రంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటికి నెరవేరుస్తూ గ్రా మాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. వేమన పల్లికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైందని, త్వరలోనే కళాశాల నిర్మాణ పనులను కూడా చేపట్టను న్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 23 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆర్. సంతో ష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాబీర్ ఆలీ, కాంగ్రెస్ నాయకుడు రమేష్‌గౌడ్, తహసీల్దార్ ర మేష్, మాజీ సర్పంచులు గాలి మధు, మదుకర్‌గౌడ్, మాజీ ఎంపీపీ లింగాగౌడ్ పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత బుగ్గగూడెం జట్టు

కాసిపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : చింతగూడెం ఆదివాసీ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వా లీబాల్ టోర్నమెంట్‌లో బుగ్గగూడెం జట్టు విజేతగా ని లిచింది. ఆదివారం మండలంలోని మద్దిమాడ పంచా యతీ చింతగూడెంలో ఆదివాసీ ఆదర్శ యూత్ ఆధ్వ ర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందు లో 14 జట్లు పాల్గొనగా బుగ్గగూడెం జట్టు ప్రథమ స్థా నంలో నిలువగా పెద్దనపల్లి జట్టు రెండవ స్థానంలో నిలిచింది. విజేత జట్టుకు రూ. 4 వేలు నగదు,షీల్డ్‌ను అందజేశారు. రెండవ జట్టుకు రూ. 2 వేలు, షీల్డ్ అం దజేశారు. బహుమతుల ప్రధానోత్సవానికి దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుడ్యం లభిస్తుంద న్నా రు. యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడల్లో రాణించా లన్నారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఆడె జంగు, యూత్ సభ్యులు మడావి గోపాల్, రాజు, పెం ద్రం హన్మంతు, వెడ్మ కిషన్, గిరిజన సంఘాల నాయ కులు పాల్గొన్నారు.

యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

బెల్లంపల్లి, మార్చి23(ఆంధ్రజ్యోతి): నేటి యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆది వారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నేటి యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నాయకులు వెంకటేశ్, ర మేశ్, సతీష్, పోచన్న, రాజేశ్ పాల్గొన్నారు.

తాండూర్ : మండల కేంద్రంలోని భగత్‌సింగ్ భ వన్‌లో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిని సీపీఐ నాయ కులు ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్ర మంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బానేష్, సీపీఐ నాయకులు ప్రహ్లాద్, భాస్కర్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: దేశస్వాతంత్ర్యం కోసం తమ ప్రాణా లను తృణప్రాయంగా త్యజించిన భగత్‌సింగ్, రాజ్‌గు రు, సుఖ్‌దేవ్ చూపిన బాటలో యువత నడవాలని సీ పీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, ఏఐ వైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి కోరారు. శ్రీరాంపూ ర్‌లో ఆదివారం రాత్రి కాగడాల ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మేకల దాసు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్, జిల్లా సమితి సభ్యుడు కిషన్‌రావు, రాంచం దర్, వెంకటేశం, మహేందర్ రెడ్డి, సదానందం, శ్రీరాం పూర్ కార్యదర్శి పూజారి రామన్న పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

మందమర్రిలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏమైంది..

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్

మందమర్రిటౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని మందమర్రిలో రూ. 500 కోట్ల తో గత ప్రభుత్వం పామ్ ఆయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసిందని, ఇది ప్రస్తుతం ఏ మైందో ఎవరికి తెలియదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ ధ్వజ మెత్తారు. ఆదివారం మందమర్రి ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నా ఎన్నిక ల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు కాలేదన్నారు. రైతుల కు రుణమాఫీ, రైతు భరోసా తదితర హా మీలు అటకెక్కాయన్నారు. మందమర్రి పాం ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందనే నమ్మకం తో జిల్లాలో పాంఆయిల్ పంటలను సాగు చేసుకు న్నారని ఇప్పుడు దిగుబడి సాధించి కోతకు వచ్చిన సమయంలో ఇక్కడ ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ లేకుం డా పోయిందని, దీంతో రైతులు ఆందోళన చెందు తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెన్నూ రు నియోజక వర్గంలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించారని, ఆ పనులను ప్రస్తుత ప్రభుత్వం, ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాల న్నారు. ఇది ప్రజాధనం వృధా చేయడం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మందమర్రిలో తోళ్ల పరిశ్రమను ప్రారంభిస్తామని చెప్పారని, మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపిస్తా మని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని పేర్కొ న్నారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరిం చా లని లేకుంటే ప్రజలను కలుపుకుని పోరాటాలు చేస్తామన్నారు.

ప్రజల కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని తె లిపారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ఆరుముళ్ల పోశం, దుర్గం అశోక్, సంజీవరావు, కుమారస్వామి, మోహన్, రాయమల్లు, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

ఘనంగా పోచమ్మ బోనాలు

కాసిపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : పోచమ్మ బోనాలను ఆదివారం పెద్దనపల్లి కొత్త కాలనీలో ఘనం గా నిర్వహించారు. ఉగాదికి ముందు చివరి ఆదివారం రావడంతో మహిళలు బోనాలను పోచమ్మ తల్లికి స మర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.



పెద్దనపల్లి కొత్త కాలనీలో బోనాలతో మహిళలు

రైతులపై ప్రకృతి కన్నెర్ర..

(5వ పేజీ తరువాయి)

పంట చేలను సందర్శించి ఏ మేరకు దెబ్బతిన్నాయో పరిశీలిస్తు న్నారు. నష్టం అంచనా పూర్తికాగానే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు.

● ప్రభుత్వంపైనే అన్నదాతల ఆశలు...

కోతదశలో ఉన్న పంటలు చేతికి రానుండటంతో ఆనందంతో ఉన్న రైతులకు ఊహించని విధంగా నష్టం వాటిల్లడంతో ప్రభుత్వంపైనే భా రం వేస్తున్నారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలకు ఎక రాకు రూ. 10వేలు పరిహారం చెల్లించడం ద్వారా ఆదుకోవాలని రైతు లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందజే స్తే కనీసం పెట్టుబడులు తిరిగొస్తాయన్న ఆశతో ఉన్నారు. సంబం ధిత అధికారులు జరిగిన నష్టాన్ని త్వరగా అంచనా వేసి, ప్రభుత్వానికి నివే దిక అందజేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

సేవకు మించిన సంతృప్తి మరొకటి లేదు

గిరిజన తండాలలో దుస్తుల పంపిణీ

దండేపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): సేవకు మించిన దైవం మరొ కటి లేదని పరులకు ఉకారం అందించినప్పుడే మనకు సంతృప్తి కలు గుతుందని శ్రీశివ సాయిగణేష్ సేవ సమితి అధ్యక్షుడు పాటిబండ్ల శ్రీరామమూర్తి ప్రసన్నమ్మలు సూచించారు. లక్సెట్టిపేటకు చెందిన శివ సాయిగణేష్ సేవ సమితి ఆధ్వర్యంలో మండలంలోని పలు గిరిజన గూడాలలో నిరుపేద గిరిజన కుటుంబాలకు చీరలు, దోతులు, పిల్లలకు దుస్తులను ఆదివారం సేవ సమితి నిర్వహకులు పంపిణీ చేశారు. రా జుగూడ మాజీ సర్పంచు మర్సుకోల లచ్చుపటేల్, మాజీ వైస్ ఎంపీ పీ ఆకుల రాజేందర్, మాజీ ఉప సర్పంచు బట్టు రాజయ్య, సేవ స మితి సభ్యులు సరేంద్ర ప్రభాకర్, తిరుపతి, ధనలక్ష్మి, సౌజన్య, రమా దేవి, మనీషా, లావణ్య, శ్రీలక్ష్మి, గ్రామ పటేల్, గిరిజనులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న మోదీ ప్రభుత్వం'

బెల్లంపల్లి, మార్చి23(ఆంధ్రజ్యోతి): పేద వర్గాలను విస్మరించికార్పొరేట్ శక్తులకు మోదీ ప్రభుత్వం కొమ్ముకాస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ స భ్యులు కలవేణి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాల యంలో పట్టణ కార్యదర్శి రాజమౌళి అధ్యక్షతన నిర్వహించిన శతజయంతి ఉత్సవాలకు హాజరై మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925లో ఆ విర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలను నిర్వహించుకుంటున్నామన్నారు. మోదీ ప్రభు త్వం రైతు చట్టాలను తుంగలో తొక్కుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుం డా కార్పొరేట్ శక్తులకుకొమ్ము కాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిప్ప నర్సయ్య, నాయకులు రామడుగు లక్ష్మణ్, మిట్టపల్లి వెం కటస్వామి, బొల్లం పూర్ణిమ, మేకల దాసు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



రాంపూర్‌లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

కోటపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : కోటపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని రాంపూర్ గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలోని రెండు కాలనీల్లో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణ పనులను, ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. అలాగే గ్రామం లో తాగునీటి సమస్య ఉందని ప్రజలు తెలుపగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రెండు బోర్లను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ రాఘవేందర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ పోటు రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ ప్రసాద్, మాజీ సర్పంచులు లక్ష్మణ్‌గౌడ్, సంతోష్ పాల్గొన్నారు.

ఒకే దేశం.. ఒకే ఎన్నిక ప్రయోజనాలను ప్రజలకు వివరించాలి

నెన్నెల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బిల్లు రూపొందించిందని బీజేపీ అ నుబంధ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ అన్నారు. ఈ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్య కర్తలు విస్తృత ప్రచారం నిర్వహించాని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు అంగలి శేఖర్ ఆధ్వర్యంలో నెన్నెలలో ఆదివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రాల్లో వేర్వేరుగా ఎన్నికలు నిర్వహిస్తుండటంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఈ బిల్లు ప్రాముఖ్యతను పో లింగ్ బూత్‌ల వారిగా వివరించేందుకు కార్యకర్తలు ప్రణాళికలు రూపొం దించుకోవాలని కోరారు. పార్టీ మాజీ అధ్యక్షులు శైలేందర్‌సింగ్, నాయ కులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను కొనుగోలు చేయవద్దు

కన్నెపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : రైతులు నకిలీ విత్తనాలను కొను గోలు చేయవద్దని కన్నెపల్లి ఎస్ఐ గంగారాం సూచించారు. ఆదివారం మం డలంలోని వెంకటాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాలు ఉన్నాయనే సమా చారం మేరకు కొందరు అనుమానితుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించా రు. రైతులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ నకిలీ విత్త నాలు నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవిస్తున్న కాలనీవాసులు

లక్సెట్టిపేట, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 15వార్డు అంకతి వాడ, టీచర్స్ కాలనీలో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించా లని కోరుతూ ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నివాసంలో ఆదివారం కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కాలనీలో ఉన్న సమ స్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో కాలనీ వాసులు పింగిలి వేణుగోపాల్, బండ శ్రీనివాస్, కాంద్రపు శ్రీనివాస్, ఇండ్ల మల్లేష్, నస్పూరి తిరుపతి పాల్గొన్నారు.

గంజాయి మొక్కల స్వాధీనం

చెన్నూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎర్రగుం టపల్లి గ్రామంలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారనే సమాచా రంతో ఆదివారం గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ దేవేందర్‌రావు తెలిపారు. గట్టు మల్లుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

పోలీసుల ఆధ్వర్యంలో కళాజాతా

జన్నారం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : రోటిగూడ గ్రామంలో జన్నా రం పోలీసులు మూఢనమ్మకాల నివారణ, రోడ్డు భద్రత, గంజాయి వ ల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై కళాజాత ప్రదర్శన నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజవర్ధన్ మాట్లాడుతూ మూఢనమ్మ కాల ను ప్రజలు నమ్మవద్దని, అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. కార్యక్ర మంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:24 (సోమవారం సాయంత్రం)
సహర్: 5:00 (మంగళవారం ఉదయం)

టైగర్ జోన్‌లో జడ్జి పర్యటన




అటవీ ప్రాంతంలో పర్యటిస్తున్న ఆదిలాబాద్ సివిల్ జడ్జి ప్రమీలజైన్

జన్నారం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : కవ్వాల టైగర్ జోన్‌లోని ఇందన్‌పల్లి అటవీ ప్రాంతంలో ఆదివారం ఆదిలాబాద్ జూనియర్ సివిల్ జడ్జి ప్రమీల జైన్ పర్యటించారు. అటవీ ప్రాంతంలోని గోండుగూడ, భైసన్‌కుంట ప్రాంతాల్లో పర్యటించి అటవీ అందాలను సందర్శించారు. అభివృద్ధి పనుల గురించి ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట కుటుంబీకులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

మంచిర్యాల క్రైం, మార్చి22(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని హ్యాండ్‌బాల్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 3వస్థానం కైవసం చేసుకుందని, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గోనే శ్యాంసుందర్ రావు అన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 3వ స్థానం కైవసం చేసుకుందని ఈ పోటీల్లో అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు జుమ్మిడి కార్తిక్, కోటపల్లి శ్యాం, వేమనపల్లి, సిద్ధార్థ్, మందమర్రి మండలానికి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు అధ్యక్షులు తెలిపారు. బీహార్‌లో జరుగనున్న జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మిఠాయిలు తినిపించారు ఈనెల 24న నుంచి 30వరకు జరిగే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారని వారు తెలిపారు.

రైతులపై.. ప్రకృతి కన్నెర్ర..



దండేపల్లి మండలంలో నేలకొరిగిన మొక్కజొన్న

- అకాల వర్షంతో నీటిపాలైన పంటలు
- జిల్లాలో నీటిపాలైన 255 ఎకరాలు
- ప్రాథమిక నష్టం అంచనా వేసిన అధికారులు
- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు

మంచిర్యాల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వైపరీత్యం కారణంగా అన్నదాతకు ఎనలేని నష్టం వాటిల్లింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో పెద్దమొత్తంలో పంట నీటి పాలుకావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఆందోళకు గురవుతున్నారు. వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట మొలక దశలోనే నీట మునగడంతో కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటలకు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది.

లక్షలు వెచ్చించి సాగు..

అకాల వర్షం కారణంగా జిల్లాలోని మొక్కజొన్న, వరి, ఇతర పంటలు సాగు చేసిన రైతన్నలకు తీరని నష్టం వాటిల్లింది. పంట సాగు సమయంలో ఎకరా కు రూ. 40 వెచ్చించినట్లు రైతులు తెలిపారు. భూ ములు దున్నడం మొదలుకొని విత్తనాలు వేయడం ఎరువులు, కలుపు తీయడం, కూలీలకు లక్షలు వె చ్చించినట్లు చెబుతున్నారు. వరి కోతకు వచ్చిన సమ యంలో వర్షాలకు పంట మొత్తం నీటిపాలు కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట మొత్తం తుడిచి పెట్టుకుపోవడంతో రెక్కల కష్టం కూడా మిగలక పోగా, సాగు కోసం చేసిన అప్పుఎలా తీర్చాలో తెలియక తీవ్రమనస్థాపానికి గురవుతున్నారు.

పంట నీళ్లపాలు...

భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు మండలాల్లో ప్రధానంగా 113 మందికి రైతులకు చెందిన పత్తి, వరిపంటలు 255 ఎకరాల్లో నీట మునిగినట్లు వ్య వసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. వ్యవసాయశాఖ అధికారుల అంచనా ప్రకారం... దండేపల్లి మండలంలోని ఏడు గ్రామాల్లో 37మంది రైతులకు చెందిన 91ఎకరాల్లో మొక్కజొన్నపంట నేలకొరగా, ఖానాపూర్ నియోజక వర్గంలోని జన్నారం మండలంలో ఏడు గ్రామాల్లోని 42 మంది రైతులకు చెందిన మొత్తం 92 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే హాజీపూర్ మండలంలోని ఆరు గ్రామాల్లో 45మందికి చెందిన 80ఎకరాల్లో కోతకు వచ్చిన వరి పంట పూర్తిగా నీటిపాలైంది. మండలంలోని 26మంది రైతులకు చెందిన 77ఎకరాల్లో మొక్కజొన్న పూర్తిగా నేలకొరిగింది. అకాల వర్షం కారణంగా జిల్లాలోని ఆయా మండలాల్లో సుమారు రూ. 25 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా.

నష్టం అంచనా పనిలో అధికారులు....

అకాల వర్షం కారణంగా వివిధ రకాల పంటలకు జరిగిన నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసిన అధికారులు, పూర్తిస్థాయి నష్టం అంచనా రూపొందించి, తుది నివేదిక తయారు చేసిన పనిలో నిమగ్నమయ్యారు. క్షేత్రస్థాయిలో..

మిగతా 7లో

నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తాం..

గంగాధర్, విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్, (ఎస్ఈ)



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రశ్న: జిల్లాలో గృహజ్యోతి పథకం ద్వారా ఎంత మంది లబ్ధి పొందుతున్నారు..?

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ప్రభుత్వం అందించే గృహజ్యోతిలో భాగంగా బెల్లంపల్లి రూరల్ సబ్ డివిజన్‌లో 16,390, బెల్లంపల్లి డివిజన్‌లో 5,386, మంచిర్యాల సర్కిల్ లో 2,36,413 కస్టమర్లు 200 యూనిట్ల లోపు వాడిన వారందరికీ గృహ జ్యోతి ద్వారా సబ్సిడీ పొందుతున్నారు. ఇంకా అర్హులు ఉంటే ప్రభుత్వం సూచించిన మేరకు వారికి కూడా గృహజ్యోతి అందిస్తాం.

ప్రశ్న: గ్రామీణ ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ పనితీరు ఎలా ఉంది...?

ఆంధ్రజ్యోతి: గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా వ్యవసాయ ఉచిత కరెంట్లు ఉన్నాయి. వాటితో పాటు గృహాలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్‌ను అందిస్తున్నాం.

ప్రశ్న: యాసంగిలో రైతులకు విద్యుత్ సక్రమంగా సరఫరా చేస్తున్నారా...? ఇబ్బందులు ఎదురవుతున్నాయా...?

ఆంధ్రజ్యోతి: రైతులకు అందించే ఉచిత కరెంటు 24గంటలు నిరంతరాయంగా అందిస్తున్నాం. దీని కోసం 62 కెపాసిటర్ల సామర్థ్యాన్ని పెంచాం. ఎలాంటి ఆటంకం లేదు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తున్నాం.

ప్రశ్న: జిల్లాలో పెండింగ్ బిల్లులు ఏ మేరకు ఉన్నాయి..?

ఆంధ్రజ్యోతి : పెండింగ్ బిల్లుల కోసం ప్రత్యేక కార్యాచరణతో బిల్లులు వసూలు చేస్తున్నాం. ప్రభుత్వ బకాయిలే ఎక్కువగా ఉన్నాయి. అందులో లోవోల్టేజ్, హై వోల్టేజ్‌కు సంబంధించి మొత్తం బకాయిలు 19,750.55లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రశ్న: ఏదైనా సమస్యలు తలెత్తితే ఎలా ఫిర్యాదు చేయాలి...?

ఆంధ్రజ్యోతి: విద్యుత్‌పై సమస్యలు ఎదురైతే టోల్‌ఫ్రీ నెంబర్ 1912 కాల్ చేసినట్లయితే వారి సమస్యను తక్షణమే పరిష్కరిస్తాం.

-మంచిర్యాల క్రైం, (ఆంధ్రజ్యోతి)

చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



చెన్నూర్‌లో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్

చెన్నూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) :చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో మార్నింగ్ వాక్ చేశారు. వార్డులో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

● మండలంలో పర్యటన

ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మండలంలోని సుద్దాల, తుర్కపల్లి, గంగా రం, పొక్కూరు, కొమ్మెర, ఎర్రగుంటపల్లి గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లిలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.15లక్షలతో నిర్మిస్తున్న రహదారి పనులను, గంగారాంలో రూ.30లక్షలతో అభివృద్ధి పనులు, ఎర్రగుంటపల్లిలో రూ. 7 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, కొమ్మెరలో రూ. 9.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పొక్కూరు గ్రామంలోని 261 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.

వసతి గృహాన్ని సందర్శించిన ఆర్డీవో

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని ప్రీమెట్రిక్ వెనకబడిన తరగతుల వసతి గృహాన్ని మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్‌రావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలను ఏకాగ్రతతో రాసి వంద శాతం మార్కులు సాధించాలని సూచించారు. అలాగే విద్యార్థుల పట్ల వసతి గృహం అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

- బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



కోర్విచెల్మలో నెలవాలిన మొక్కజోన్న పంటను పరిశీలిస్తున్న రఘునాథ్ వెరబెల్లి, నాయకులు

దండేపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాలవర్షంతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ మాజీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. దండేపల్లి మండలం కోర్విచెల్మలో వడగండ్ల వర్షంతో నెలవాలిన మొక్కజొన్న పంటలను రైతులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షంతో కష్టపడి పండించిన పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టం జరిగి మూడురోజు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పరిహారం ప్రకటించలేదన్నారు. ఎంత మేర నష్టం జరిగిందో దాని ఇప్పటి వరకు సర్వే చేయలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి అన్నదాతలను అన్ని విధాల ఆదుకోవాలన్నారు. అనంతరం జరిగిన పంట నష్టంపై రైతులతో అడిగి తెలుసుకోని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా విషయంను ఆయన వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, గూడెం పీఏసీఎస్ ఛైర్మన్ బెడుద సురేష్, నాయకులు గాజుల ముకేష్‌గౌడ్, కొండ నరేష్, పత్తిపాక సంతోష్, వెంకటేష్, శేఖర్, తిరుపతి, రమేష్, సురేందర్, సత్తయ్య, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం...

తోఫా పంపిణీలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



నస్పూర్‌లో రంజాన్ తోఫాను అందిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

నస్పూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : నియోజక వర్గ ప్రజలకు ప్రతి సంవత్సరం సేవ కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు అన్నారు. నస్పూర్ పట్టణం తీగల్ పహాడ్‌లోని ఏవి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రఘుపతి రావు చారిట్రబుల్ ట్రస్టు ద్వారా ముస్లింసోదరి మణులకు రంజాన్ తోఫాను డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎన్నికలకు సంబంధం లేకుండా ప్రతి ఏటా రంజాన్ పండుగకు తోఫా ఇస్తున్న మన్నారు. పేద కుటుంబాలకు చేయూతనిస్తూ రంజాన్ పండగను వారు ఆనందంగా జరుపుకోవడానికి తమవంతు సహకారం అందిస్తున్నమన్నారు. ప్రభుత్వం ఉగాది నుంచి తెల్ల కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తుంద న్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసిన వారికి ఏప్రిల్ లేదా మే 15లోపల కొత్త కార్డులు వస్తాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులకు అందిస్తామని, వచ్చే నాలుగేళ్లలో అర్హులైనవారందరికి ఇళ్లను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ సుర్మిళ్ల వేణు, నాయకులు గెల్లు రజిత, సంధ్యారాణి, పూదరి కుమార్, విజయ్ కుమార్, సంపత్ రెడ్డి, పద్మ, కలీద్, చక్రి పాల్గొన్నారు.

మంచిర్యాల క్రైం: ప్రజా సేవా కోసమే తాను ఉన్నానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. మంచిర్యాల పట్టణంలో తన నివాసం వద్ద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్న ప్రజాశ్రేయస్సు కోసమే పాటుపడుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షురాలు సురేఖ, తాజామాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కరెంటు పోతే..ఇంధనానికి కట కట
- జీసీసీ పెట్రోల్ బంకుల్లో వాహనదారుల అవస్థలు
- సౌర పలకలు ఏర్పాటు చేసినా పని చేయని వైనం
8

కాలువ నిర్మాణానికి తొలగిన అడ్డంకులు
- శరవేగంగా నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణ పనులు
- అటవీ అనుమతులు రాకతో అన్నదాతల్లో హర్షం
7

జిల్లాలో ప్రారంభమైన భీం దీక్షలు

మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు పవిత్రమాసం



భీమ్ దీక్షల ర్యాలీ నిర్వహిస్తున్న స్వేరోలు

కాసిపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా మార్చి 15 నుంచి భీం దీక్షలు ప్రారంభమయ్యాయి. మార్చి 15న కాన్షీరాం జయంతిని పురస్కరించుకుని దళిత బహుజనులు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు పవిత్రమాసంగా భావించి భీం దీక్షలను కొనసాగిస్తుంటారు. మనిషిని మనిషిగా చూడనటువంటి అనాదికాలం నుంచి అజ్ఞానంలో మగ్గిపోతున్న జాతుల్లో అక్షర చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ దీక్షలు కొనసాగుతాయి. ముఖ్యంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులు (స్వేరో) సామూహికంగా నిర్వహించే ఈ భీం దీక్షల యజ్ఞం నెల రోజుల పాటు అత్యంత పవిత్రంగా కఠిన నియమాలతో 12 ఏళ్ల నుంచి కొనసాగుతోంది.

●భీమ్ దీక్షలంటే..

ఏ జాతులు చదువుకు, సమాజానికి దూరంగా నెట్టివేయబడ్డావో ఆ జాతి అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు కృషి చేసేలా వారిని విజ్ఞాన వంతులుగా చేసి సామాజిక అభివృద్ధి గురించి ఆలోచింపజేయడమే భీం దీక్షల ముఖ్య ఉద్దేశ్యం. అభివృద్ధికి విద్యే మూలమని గ్రహించి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిన మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే, సమాజహితం కోసం రాజ్యాంగంలో అన్ని హక్కులు ప్రతిపాదించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, సమ సమాజ నిర్మాణానికి రాజ్యాధికారమే ప్రధాన అయుధమని చెప్పిన కాన్షీరాంల ఆలోచన ఆశయాల సాధన కోసం 2013 మార్చి 15న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నేలకొం డపల్లిలో మొదటి సారిగా భీం దీక్షలను ప్రారంభించారు.

●దీక్ష ముఖ్య ఉద్దేశ్యాలు

ఈ భీం దీక్షలో ఉన్నప్పుడు నీతి నిజాయితీలో మెలగడం, శాంతి సహనం, ఉన్నతమైన లక్ష్యాలను రూపొందించుకోవడం, క్రమ శిక్షణ కలిగి ఉండడం, ఆరోగ్యమైన విషయంలో ఖచ్చితమైన పద్ధతులు పాటిస్తూ శాఖాహార భోజనం చేయడం, సూర్యోదయానికి ముందే నిద్రలేవడం, యోగా, వ్యాయామం లాంటివి క్రమం తప్పకుండా చేయడం, సామూహిక పుస్తక పఠనంతో సామాజిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవడం చేస్తుంటారు.

కుల మతాలకు అతీతంగా భీమ్ దీక్షలు

లక్ష్మణ్‌దాస్, స్వేరోస్ రాష్ట్ర మాజీ కో కన్వీనర్



కుల మతాలకు అతీతంగా రాష్ట్రంలో భీం దీక్షలు కొనసాగుతున్నాయి. 13 ఏళ్లుగా భీం దీక్షలు కొనసాగుతున్నాయి. ఉత్తమ మార్గాలు, ఉన్నత ఆలోచనలతో సమాజ హితం కోసం పనిచేస్తున్నాయి. ఈ దీక్ష ద్వారా ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నాను. సామాజిక అంశాలపై పట్ల స్పందిస్తూ పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించాం. వెనక బడిన వర్గాల అభ్యున్నతి కోసం భీం దీక్షల పేరిట చేస్తున్న జ్ఞాన యుద్ధాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నాం.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



విద్యార్థినులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, మార్చి23 (ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే వినోద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమపాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపణీ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం నియోజకవర్గానికి 200కోట్లపైగా విడుదల చేసిందని, అలాగే మండలానికో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిందన్నారు. గురుకులాల్లో, పాఠశాలల్లో కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు అనిత, యశ్వంత్, ప్రిన్సిపల్ రమాదేవిలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో విగ్రహా ప్రతిష్టాపన

పట్టణంలోని బూడిదగడ్డ బస్తీలో భక్తి శ్రద్ధలతో భూలక్ష్మీ, మహాలక్ష్మీ దేవతల విగ్రహా ప్రతిష్టాపన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వినోద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నెన్నెల : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. నెన్నెల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకాలు పేదల ఇంట్లో ఆనందాలు నింపుతున్నాయన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన గ్రామాలను ప్రగతి పథంలో నడిపిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రతిగ్రా మంలో సీసీరోడ్ల నిర్మాణాలు వేగంగా నడుస్తున్నాయన్నారు. కుశ్నపల్లికి ఆర్టీసీ బస్సు నడిపించాలని అక్కడి ప్రజలు ఎమ్మెల్యేను కోరగా రెండు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణరోడ్ల నిర్మాణాకి అడ్డంకిగా ఉన్న అటవీ శాఖ అనుమతుల కోసం అసెంబ్లీలో మాట్లాడానని, ఆ సమస్య త్వరలోనే తీరుతుందన్నారు. లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గట్టుమల్లేష్, నాయకులు హరీష్‌గౌడ్, శ్రీనివాస్, రాజన్నయాదవ్, మల్లాగౌడ్ పాల్గొన్నారు.